
# కలెక్టరేట్లో భారీ అనకొండ..!

‘ఆమ్యామ్య’ లేనిదే పనులు జరగవు.. ఫైలు కదలదు.!

క్రింది స్థాయి ఉద్యోగుల దగ్గర కూడా లంచా వతారం ఎత్తారు.!



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కలెక్టరేట్లో భారీ అనకొండ లంచాల రూపంలో కిందిస్థాయి ఉద్యోగుల్ని, కబళిస్తున్నారని, తమను పీల్చి పిప్పి చేస్తున్నారని సదరు కార్యాలయంలో ఆమె వద్ద పనిచేసే ఉద్యోగులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ అధికారిణి కి ఆమ్యామ్యా లేనిదే నిద్ర పట్టదని, ముద్ద దిగదని, ఫైల్ కదలదని, పనులు జరగవని, ఆ కార్యాలయ ఉద్యోగులే అనుకోవడం గమనార్హం. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పారదర్శక విధానంలో సచివాలయ ఉద్యోగుల బదిలీలు జరగాల్సి ఉంది. కానీ కలెక్టరేట్ లో పనిచేస్తున్న ఓ అధికారిణి బహిరంగంగానే లంచావతారం దాల్చారు. జిల్లావ్యాప్తంగా ఎవరు ఏ విధంగా బదిలీలకు అప్లై చేసినా, ఫైలు నా వద్దకే రావాలి..! అని హుకుం జారీ చేస్తారు. మీరు కోరుకున్న ప్రదేశాలలో పోస్టింగులు కావాలంటే, నజరానాలు గిఫ్టుల రూపంలో నగదు బట్వాడ చేయాల్సిందేనని క్రింది స్థాయి అధికారుల ద్వారా ఉద్యోగులకు సంకేతాలు పంపుతున్నారు. కిందిస్థాయి ఉద్యోగులు భేజా రవుతున్నారు. వీరు కిందిస్థాయి ఉద్యోగుల వద్దకు పంపే తీరు విస్మయానికి గురి చేస్తోంది. గత 20 రోజుల వ్యవధిలో 15 లక్షల రూపాయల నుండి 20 లక్షల రూపాయల వరకు అధికారిణి అక్రమార్జన రూపంలో అవినీతి సొమ్ము బాగా కూడబెట్టుకున్నారని, కలెక్టరేట్ అంతా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎవరికి ఫిర్యాదు చేసినా పై అధికారులే నన్ను కాపాడతారు అనే ధైర్యంతో ‘అవినీతి కిరీటం’ ధరించి ముందడుగులు వేయడం చూసి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. బదిలీలలో, పైరవీలు అధికారిణి నిర్వహించారని, తోటి ఉద్యోగులే బాహటంగా చెప్పుకోవడం కోస మెరుపు. ఆమ్యామ్యాలు స్వీకరించడంలో ఆరితేరిన ఆ అధికారి, గుట్టు చప్పుడు కాకుండా, ఆమ్యామ్యాన్ని ‘మమ’

మిగతా 2లో...



## పీ4తో పేదల జీవితాలు బంగారుమయం

- 2029 నాటికి పేదరికం నిర్మూలనే లక్ష్యం
- అత్యంత పారదర్శకంగా పీ4 అమలుకు సమష్టి కృషి
- అర్హత ఉన్న ప్రతి కుటుంబాన్నీ జాబితాలో చేర్చుతాం
- ఇప్పటికే 3,669 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చారు
- ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2

భారీ వర్షాలతో..

## నీట మునిగిన పొలాలు

- నాట్లు వేసిన పొలాలు మునిగిపోవడంతో తీవ్ర ఆవేదనలో రైతులు



**పెదపారుపూడి జులై 22 మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు డ్రైన్లు పొంగి పొర్లడంతో నాట్లు వేసిన పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేపట్టని కారణంగా డ్రైన్లు పొంగి తమ పొలాలు ముంపు బారిన పడుతున్నాయని పలువురు రైతులు పేర్కొంటున్నారు. పెదపారుపూడి మండల పరిధిలోని

మిగతా 2లో...



## పంట మార్పిడితో.. పదిలమైన ఆదాయం

- ఉద్యాన పంటలు దిశగా రైతులు ముందడుగు వేయాలి
- పశు పోషణతోనూ మెరుగైన అదనపు ఆదాయాలు
- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్‌లో అన్నదాతల భాగస్వామ్యం కీలకం
- పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా/నందిగామ, జులై 22, మేజర్ న్యూస్ :** వివిధ రకాల పంటలను ఒక క్రమపద్ధతిలో పండించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని.. తెగుళ్లు, కలుపు మొక్కలు వంటి సమస్యలతో పాటు ఎరువుల అవసరమూ తగ్గుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం నందిగామ మండలం, కేతవీరునిపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి ప్రస్తుతం ఏ పంటలు పండిస్తున్నారు.. ఏవైనా సమస్యలు ఉన్నాయా.. వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉచితంగా పండ్లు, పూల మొక్కల సాగును చేపట్టవచ్చని,

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

### కలెక్టరేట్లో భారీ అనకొండ..!

అనిపించడం విడ్డూరంగా ఉంది. పెనమలూరు నుండి నాగాయలంక వరకు బదిలీల నిమిత్తం ఉద్యోగులు భారీగానే డబ్బులు ఇచ్చామని బహిరంగంగానే చెప్తున్నారు. తీరా డిఆర్ఓ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ లాంటి పై అధికారులకు తెలియజేయాలంటే ఉద్యోగులకే లోలోన భయం పట్టుకుంటోంది. వీరికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ,పలు గ్రామాలకు, మండలాలకు, ఇన్చార్జిలుగా అదనపు పనిభారాన్ని సదరు అధికారిని రుద్దుతున్నారు.మా ఇంటికి వస్తే ఏమిస్తారు? మీ ఇంటికి వస్తే ఏమిస్తారు? అన్న చందంగా, లంచం లాంచనంగా పుచ్చుకోవడమే ధ్యేయంగా, తానే సర్వాంతర్యామిగా, సిద్ధహస్తురాలిగా, లంచావతారినిగా దర్శనమిస్తున్నారు.

క్షణ క్షణం, అనుక్షణం, కిందిస్థాయి ఉద్యోగులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, తమ విధులను బతుకు జీవుడా! అని నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారిని అవినీతి లీలలు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయని వినికిడి. బదిలీ చేయాలని, లంచాల ఊబి నుండి తాము బయటపడేలాగా రక్షించాలని, కిందిస్థాయి ఉద్యోగులు సదా కోరుకుంటున్నామని తెలిపారు. మరి ఈ విషయంలో పై అధికారులైన జిల్లా అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో? వేచి చూద్దాం..!

### భారీ వర్షాలతో నీట మునిగిన పొలాలు



పాలకోడు డ్రైన్ కు మరమ్మతులు చేయకపోవడంతో గుర్రపుడెక్క అధికంగా ఉండి నీరు కిందకు పారకపోవడంతో పొలాల్లోనికి వచ్చి నాట్లు వేసిన పొలాలు ముంపుకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని వెంట్రప్రగడ, వానపాముల, జమీదింటకుర్రు, పెదపారుపూడి, అప్పికట్ల, జునపూడి తదితర గ్రామాలలోని సుమారు 1500 ఎకరాలు పొలాలు ముంపుకు గురయ్యాయని రైతులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైన్లలో ఉన్న గుర్రపు డెక్కను తొలగించడంతోపాటు అవసరమైన మరమ్మతులు చేసి నీరు కిందకు పోయేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

**కూచిపూడి సుబ్బయ్య (రైతు)**

గత ఐదు సంవత్సరాల కాలంలో ఎటువంటి మరమ్మతులు చేయని కారణంగా తమ పొలాలు ముంపు గురై ప్రతి సంవత్సరం తీవ్రంగా నష్టపోతున్నామని రైతు కూచిపూడి సుబ్బయ్య తెలిపారు. గత ఏడాది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ ఏడాది అయిన మరమ్మతులు చేస్తుందని చూస్తే కొంతమేరకు మాత్రమే చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. దీంతో తమ గ్రామాలలోని నాట్లు వేసిన పొలాలు నీట మునిగి ఈ ఏడాది కూడా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.

**గారపాటి వీరనాగ బాబురావు (రైతు)**

పంటకాలువలు, డ్రైన్లకు మరమ్మతులు సకాలంలో చేయకపోవడంతో ఈ ఏడాది కూడా తాము నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని ఆయన కోరారు. గత ఏడాది ఇదేవిధంగా తాము నష్టపోయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని బాబురావు కోరారు.







# పంట మార్పిడితో పదిలమైన ఆదాయం




(మొదటిపేజీ తరువాయి)

ఉద్యాన పంటలతో రైతులకు అధిక, సుస్థిర ఆదాయాలు లభిస్తాయన్నారు. పశుపోషణ ద్వారా కూడా అదనపు ఆదాయం పొందొచ్చని, ప్రస్తుతం ప్రభుత్వాలు అందుబాటులో ఉంచిన పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**అగ్రిటెక్‌పైనా అవగాహన...** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, ఇందులో వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులూ పాల్గొంటున్నారన్నారు. సాగు పరంగా రైతుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి శాస్త్రవేత్తలు, అధికారుల ద్వారా సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల పథకాల ప్రయోజనాలను వివరిస్తూ వాటిని ఉపయోగించుకునేలా చేయపట్టి నడిపిస్తున్నట్లు వివరించారు. అగ్రి టెక్‌పైనా అవగాహన కల్పిస్తున్నామని, సాగు ఖర్చులు తగ్గించి, దిగుబడులు పెరిగేలా సలహాలు సూచనలు ఇస్తున్నట్లు వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వృద్ధితో పాటు రైతుల జీవన ప్రమాణాలు, ఆదాయాలు పెరగడం కూడా ముఖ్యమన్నారు. పశుపోషణలో మేలైన మార్గాలను అవలంబించడం ద్వారా పాల ఉత్పత్తిని పెంచేందుకు తద్వారా పాడి రైతులకు అదనపు ఆదాయం వచ్చేందుకు వీలుగా పైలట్ ప్రాజెక్టుగా కేతవీరునిపాడులో యానిమల్ హాస్టల్ ప్రారంభించే యోచనలో ఉన్నామని, ఇందుకు రైతులు కూడా సుముఖంగా ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు తమ సాగు సమస్యలకు మంచి పరిష్కార మార్గాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు కంది విత్తనాల కిట్లను, జీవన ఎరువుల బాటిళ్లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పశుసంవర్ధక అధికారి డా.ఎం.హనుమంతరావు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పట్టని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**రెడ్డిగూడెం, జూలై 22, మేజర్ న్యూస్:** రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రైతాంగ సమస్యలు ఈ ప్రభుత్వాలకు పట్టడం లేదని రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పి వి ఆంజనేయులు అన్నారు. రైతు సంఘం మండల మహాసభ రెడ్డిగూడెం మండలం, రంగాపురం గ్రామ పంచాయతీ శివారు తాడిగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ముందుగా రైతు సంఘం జెండాను తాడి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి వి ఆంజనేయులు మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించలేదని దీంతో, పెట్టిన పెట్టుబడులు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, సబ్సిడీపై రుణాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. తెగుళ్లతో అన్ని రకాల పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని అన్నారు. రైతు సంరక్షణ కోసం చట్టాలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటినిఅమలు చేయటం లేదన్నారు. అనంతరం 7 తీర్మానాలను మహాసభ ఆమోదించింది. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని, చెరువులకు పడిన గండ్లను పూడ్చాలని, రైతుల పొలాలకు వెళ్తున్న అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్న బ్రిడ్జిలను వెంటనే మరమ్మత్తులు చేయాలని, నూజివీడు మామిడి పరిశ్రమ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని ఈ మహాసభ తీర్మానించింది. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ :** అధ్యక్షులుగా జంగా వెంకటరెడ్డి, కార్యదర్శి గా గోగులమూడి అప్పిరెడ్డి, సభ్యులుగా యం మాధవరెడ్డి, చంద్రరావు, చిట్టిబాబు, ఏసుబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## మున్సిపల్ మంత్రి నారాయణతో భేటీ అయిన టిడిపి నాయకులు

**పెడన, మేజర్ న్యూస్:** మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తో పాటు ఇతర నాయకులు ప్రత్యేకంగా కలిశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యకర్తల సమావేశం కార్యక్రమం అనంతరం తోటమూల లోని పార్టీ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నాయకులను మంత్రికి పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారాయణ వారికి కొన్ని సూచనలు ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో జడ్పిటిసి నగేష్ మండల పార్టీ అధ్యక్షుడు శలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ తదితరులు నారాయణను కలిశారు.

# పీ4తో పేదల జీవితాలు బంగారుమయం



**ఎన్టీఆర్ జిల్లా/నందిగామ, జులై 22, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని.. 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ నందిగామ మండలం, కేతవీరునిపాడులో పీ4 విధానానికి సంబంధించి బంగారు కుటుంబాల అవసరాలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంకా ఏవైనా బంగారు కుటుంబాలు రిజిస్టర్ కాకుండా మిగిలిపోయాయా? తదితర వివరాల నమోదుకు, డేటా కచ్చితత్వానికి జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర దిశ దశను మార్చే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారని, ఈ విజన్‌కు సోపానాలు అయిన పది సూత్రాల్లో మొదటిది జీరో పావర్టీ అని, సమాజం నుంచి పేదరికాన్ని పూర్తిగా దూరంచేసే లక్ష్యంతో పీ4 విధానాన్ని తెచ్చినట్లు తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందని.. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని.. ఇప్పటికే 3,669 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చారని, 28,992 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ముందుకురావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వనరులే కాదు.. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్య అవసరాలు వంటివాటి విషయంలో మార్గదర్శులు చేయూతనిచ్చి, పేదరికం నుంచి బయటపడేలా చేస్తారని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**ఏ కుటుంబమూ పేదరికంతో ఉండిపోకూడదు:**

సమాజంలో ఏ ఒక్క కుటుంబమూ పేదరికంతో మగ్గిపోకూడదని, పీ4 విధానంతో ఎదిగేలా చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని, అర్హత ఉన్న కుటుంబం ఇంకా బంగారు కుటుంబాల జాబితాలో లేకుంటే ఆ కుటుంబాలను కూడా చేర్చడం జరుగుతుందన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి లేకపోవడం, రక్షిత తాగునీరు అందకపోవడం, బ్యాంకు ఖాతా, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సౌకర్యం లేకపోవడం తదితర వివరాల ఆధారంగా జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. పీ4 విధానాన్ని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలుచేసేందుకు వీలుగా డేటా చాలా కచ్చితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామసభలను కూడా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

# జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎక్స్ఏటీ) 2026 కి దరఖాస్తులు ఆహ్వానం

**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశంలో ఎంబీఏ /పీజీడీఎం ప్రవేశాలకు విశ్వాస ప్రవేశ పరీక్షగా పేరు కలిగిన జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎక్స్ఏటీ) 2026 కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జేవియర్ అసోసియేషన్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇన్స్టిట్యూట్స్ (ఎక్స్ఏఎంఐ) ప్రతినిధి చెప్పారు. జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎక్స్ఎల్ఆర్ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎక్స్ఏటీ 2026 పరీక్ష జనవరి 4 న దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. 75 ఏళ్లకు పైగా శాశ్వత వారసత్వంతో, జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఎక్స్ఏటీకి ఉందన్నారు. దీనికి సంబంధించిన ప్రక్రియ ఎక్స్ఏటీ ఆన్‌లైన్ డాట్ ఇన్(xatonline.in) లో రిజిస్ట్రేషన్ జరుగుతోందన్నారు. భారతదేశం అంతటా 250 కంటే ఎక్కువ అగ్రశ్రేణి బీ పాఠశాలలు ఎక్స్ఏటి పరీక్షని ఆమోదిస్తాయన్నారు. సమగ్రమైన, ఆప్టిట్యూడ్ ఆధారిత మూల్యాంకన నమూనా ద్వారా నిర్వహణ ప్రతిభ ఉంటుంద న్నారు. ఎక్స్ ఏ టీ భారతదేశంలో 75 కి పైగా సంవత్సరాల వారసత్వం కలిగిన ఏకైక ఎంబీఏ /పీ జీ డీ ఎం ప్రవేశ పరీక్ష అని, ఇది మేనేజ్ మెంట్ విద్యలో రాణించాలనుకునే అభ్యర్థులకు గోల్డెన్ స్టాండర్డ్‌గా గుర్తింపు తెచ్చుకుందన్నారు. ప్రారంభం నుండి ఈ పరీక్షను నిర్వహిస్తున్న ఎక్స్ ఎల్ ఆర్ ఐ, స్టూడెంట్ సెంట్రిక్ ఇంటిగ్రేషన్‌తో పాటు విద్య, పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి నిరంతరం పరీక్షను స్వీకరించిందని చెప్పారు. ఎక్స్ ఏ టీ 2026 పరీక్ష భారత దేశంలోని 100కి పైగా నగరాల్లో నిర్వహిస్తామని, ఇది మెట్రోపాలిటన్, నాన్ మెట్రోపాలిటన్ ప్రాంతాల అభ్యర్థులకు కూడా సమాన అవకాశాల్ని అందిస్తుందని తెలిపారు.

# ఇబ్బందికరంగా కొత్తూరుకు వెళ్ళే రహదారి రోడ్డు



**నాగాయలంక జూలై 22 మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నుండి నాగాయలంక గ్రామానికి ప్రయాణించు ప్రధాన రహదారి నాగాయలంక,మర్రిపాలెంవద్ద ఉన్నటువంటి ఏపీఎస్ ఆర్టీసీ బస్సు షెల్టర్ వద్ద నాగాయలంక కొత్తూరు వైపు వెళ్ళు రోడ్డు మార్గం కృంగిపోయి ప్రయాణికులు బాటసారులు వ్యవసాయదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు నాగాయలంక గ్రామపంచాయతీ ప్రెసిడెంట్,ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి, గతంలో ఉన్నటువంటి రోడ్డు మార్గమును రిపేర్లు చేయుచున్నాము అని తొలగించి మురుగునీటి కాల్వపైన తూములు వేయించుతున్నామని ప్రధాన రహదారి నుండి బస్ స్టాప్ వద్ద నాగాయలంక గ్రామములోని కొత్తూరు వైపునకు వెళ్ళే రోడ్డు మార్గమును కొంత మేర పగలు కొట్టి ( టర్నింగ్ లో మాత్రమే) మురుగునీటి కాల్వపైన గ్రామములోనికి ప్రవేశించు మార్గమురిపేరు అస్తవ్యస్తముగా చేసితిరి గ్రామంలోనికి ప్రవేశించి ప్రజలు మాత్రం గతంలోని ప్రయాణం బాగా సాగేదని రోడ్డు నుండి సైకిల్ దిగుటకు బాధగా ఉన్నదని గతముకన్న ఎక్కువగా మరలఅస్తవ్యస్తంగా ఉన్నదనిసమస్యపరిష్కరించమని సమీప ప్రాంత ప్రజలు నడకదారులు కోరుతున్నారు.

# చాంపియన్స్‌తో చేతులు కలుపుట




## లు లు ఫారెక్స్ & లు లు ఫిన్సర్వ్ అర్జెంటీనా ఫుట్ బాల్ అసోషియేషన్ (ఏ ఎఫ్ ఏ) తో భాగస్వామ్యం

## లు లు ఫార్వెక్స్ & లు లు ఫైన్ సర్వ్ ఏ ఎఫ్ ఏ యొక్క ప్రాంతీయ భాగస్వామ్యం అయ్యింది

**విజయవాడ, జూలై 22, మేజర్ న్యూస్ :** లులు ఫారెక్స్, విదేశీ మారకం, బాహ్య చెల్లింపు సేవలలో విశ్వసనీయ పేరు, బలమైన దేశవ్యాప్త ఉనికిని కలిగి ఉంది, లులు ఫైన్సర్వ్ అనేది చాలా వేగంగా ఎదిగే చిన్న అప్పులను ఇచ్చే సంస్థ. అది ప్రాంతీయ ఫైన్ టెక్ భాగస్వామ్యం మీద సంతకం చెయ్యడం ద్వారా అర్జెంటీనా ఫుట్ బాల అసోషియేష ( ఏ ఎఫ్ ఏ) తో భాగస్వామ్యం అయ్యింది.ఈ స్పాన్సర్‌షిప్ ఒక పెద్ద ప్రపంచ ఒప్పందంలో భాగం. దీని ద్వారా 10 దేశాలలో లులు ఫైనాన్షియల్ హోల్డింగ్స్ కింద ఉన్న వివిధ సంస్థలు ఆయా ప్రాంతాలలో అధికారిక ఏ ఎఫ్ ఏ భాగస్వాములుగా మారతాయి. భారతదేశంలో, లులు ఫారెక్స్, లులు ఫిన్సర్వ్ కలిసి బ్రాండ్‌ను అధికారిక భాగస్వాములుగా ప్రాతినిధ్యం వహిస్తాయి, లులు ఎక్స్ఛేంజ్, లులు మనీ వంటి ఇతర గ్రూప్ సంస్థలు జి సి సి దేశాలు, మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్‌లలో భాగస్వామ్య పాత్రను పోషిస్తాయి.భాగస్వామ్యం ముందుగా 2026 లో అధికారికంగా మొదలుపెట్టి అర్జెంటీనా వరల్డ్ కప్ లో గెలిచినా కోచ్ అయిన, లు లు ఫైనాన్షియల్ హోల్డింగ్ నాయకుడు, ఏ ఎఫ్ ఏ కార్యనిర్వాహకులతో కలిసి లాయోనెల్ స్కాలొని మంగళవారం దుబాయ్ లో జరిగిన కార్యక్రమంలో వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఫుట్‌బాల్‌లో కీలకమైన కాలాన్ని కలిగి ఉంది, ఇది 2026 ఎఫ్ ఐ ఎఫ్ ఏ ప్రపంచ కప్‌తో యు ఎస్ ఏ, కెనడా, మెక్సికోలలో ముగుస్తుంది, ఇక్కడ ప్రస్తుత ఛాంపియన్‌లు తమ కిరీటాన్ని కాపాడుకుంటారు. తరువాత పన్నెండు నెలల వరకు వినియోగదారులు లు లు ఫారెక్స్, లు లు ఫైన్సర్వ్ అద్భుతమైన క్యాంపెయిన్స్ గురించి చూస్తూ ఉంటారు, ఫ్యాన్ సెంట్రిక్ యాక్టివేషన్ లను వినియోగదారులకి సంబంధించిన కేంద్రాల ద్వారా చెయ్యవచ్చు. దీనిలో కంటెస్ట్ లు, ప్రామోషన్ లను అందిస్తుంది, మ్యాచ్ టికెట్ లు. అధికారిక ఏ ఎఫ్ ఏ మేర్చైన్డైజ్, ఆటగాళ్లని కలుసుకొని పలకరించుకోవడానికి చొరవ ని అందిస్తుంది. లెక్కలేనంతమంది ఫ్యాన్స్ కోసం అర్జెంటీనా బృందం ఫుట్ బాల కంటా ఎక్కువ వాటిని ప్రదర్శిస్తుంది. అది ఆశ, ధైర్యం, ఆనందాన్ని అందిస్తుంది" అని లు లు ఫైనాన్షియల్ హోల్డింగ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ అయిన అదీబ్ అహ్మద్ అన్నారు. " ఈ ఎమోషన్స్ పార్ట్ రోజు వినియోగదారుల యొక్క ప్రయాణాన్ని తీర్చిదిద్దుతాయి. అవి వారి కుటుంబాన్ని సంరక్షించుకోవడం కోసం ఉపయోగించే సేవలను అందిస్తాయి, వారికి మెరుగైన భవిష్యత్తు ని అందిస్తాయి. ఈ భాగస్వామ్యం అనేది స్పూర్తికి ఒక వేదుక."అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఫర్ ది మిడిల్ ఈస్ట్, ఏ పి ఏ సి, ఇండియాలకు కొత్త ప్రాంతీయ స్పాన్సర్‌గా లులుఫిన్ కుటుంబం ఉండటం మాకు చాలా ఆనందంగా ఉంది. ఏ ఎఫ్ ఏ యొక్క అంతర్జాతీయ విస్తరణ పెరుగుతూనే ఉంది, మా జాతీయ జట్టు కోసం ముఖ్యమైన ప్రాంతాలలో ప్రతిష్ఠాత్మక సమూహాలను కలుపుతోంది. భారతీయ సమాజంతో బలమైన బంధాన్ని కలిగి ఉన్న ఈ కొత్త ఒప్పందాన్ని మేము జరుపుకుంటాము, ఇది మా జట్టు పట్ల అంత ప్రేమను ముద్రిస్తుంది. మేము అదే విలువలను, జట్టుకృషి యొక్క ప్రాముఖ్యతను పంచుకుంటాము. ఈ రోజు మనం అర్జెంటీనా జాతీయ జట్టుకు కొత్త ప్రాంతీయ స్పాన్సర్‌లుగా లులుఫిన్ కుటుంబాన్ని స్వాగతిస్తున్నాము." అని ఏ ఎఫ్ ఏ యొక్క ప్రెసిడెంట్ క్లుడియో తపియా అన్నారు.

లు లు ఫైనాన్షియల్ హోల్డింగ్స్ తో ఈ కొత్త ప్రాంతీయ భాగస్వామ్యం అనేది ఇండియాలో ముఖ్యమైన తెలివైన ఫ్లాగ్ షిప్ బ్రాండ్ ల ద్వారా, ఏ పి ఏ సి, మధ్య తూర్పు ప్రాంతాలకు అందిస్తుంది, అది ఏ ఎఫ్ ఏ బ్రాండ్ యొక్క గ్లోబల్ విస్తరణ ని కొత్త అడుగు వేస్తూ మార్క్ చేస్తుంది. మనం మధ్య తూర్పు, ఇండియాకి వచ్చిన తరువాత అర్జెంటీన యొక్క జాతెయ బృందం కి మద్దతు లభించింది. క్రీడా పరిశ్రమలో జట్టును ఒక బెంచ్‌మార్క్‌గా ఉంచడం, మా ప్రతి వాణిజ్య ఒప్పందాల ద్వారా భారతీయ సమాజంతో సన్నిహిత గుర్తింపును ఏర్పరచుకోవడం మాకు గర్వకారణం. ఈ పునరుద్ధరించబడిన ప్రపంచ కప్ కాలానికి లులు ఫైనాన్షియల్ హోల్డింగ్స్ అర్జెంటీనా ఛాంపియన్‌లను తన బ్రాండ్ ఇమేజ్‌గా ఎంచుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము.ఈ ఒప్పందం మార్కెట్ లో విజయాన్ని సాధిస్తుంది అనే నమ్మకం తో చాలా ఆత్మ విశ్వాసం తో చాలా ఉత్సాహంగా ఉన్నాం." అని ఏ ఎఫ్ ఏ యొక్క కమర్షియల్, మార్కెటింగ్ డైరెక్టర్ లియాన్డ్రో పీటర్ సన్ అన్నారు.ఈ భాగస్వామ్యం లు లు ఫైనాన్షియల్ హోల్డింగ్స్ ని ప్రేరేపిస్తుంది, దాని విభిన్న కస్టమర్ బేస్‌తో ప్రతిధ్వనిస్తూ అర్థవంతమైన గ్లోబల్ భాగస్వామ్యాలనే దదృష్టి లో ఉంది. అర్జెంటీనా ఫుట్‌బాల్ స్ఫూర్తి, స్థితిస్థాపకత, ప్రపంచ ఆకర్షణకు అనుగుణంగా, లులు ఫారెక్స్, లులు ఫిన్సర్వ్ మైదానంలో, వెలుపల వారు సేవలందించే సమాజాలతో వారి భావోద్వేగ సంబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## చుపా చుప్స్ కొత్త టీవీసీ 'సంఝ్ కే బాహర్'




**గుంటూరు జూలై 22 మేజర్ న్యూస్:** పర్ఫెట్టీ వాన్ మెల్లీకి చెందిన కన్ఫెక్షనరీ బ్రాండ్లలో ఒకటి చుపా చుప్స్, సరికొత్త కాంపైన్ ను విడుదల చేసింది. టీపీ, పులుపుల కలయిక సాధారణ జీవితాన్ని ఏ విధంగా పూర్తిగా వినోదంగా మార్చగలదు అని ఆలోచనతో ఈ పునరుత్తేజం కలిగించే కొత్త టీవీసీ రూపొందించబడింది. కొంతమంది స్నేహితుల సమూహం క్యారమ్స్ ఆడుతున్న సాధారణ సెట్టింగ్ లో టీవీసీ ప్రారంభమైంది. అయితే వారు చుపా చుప్స్ బెల్ట్స్ ను కొరకడం ప్రారంభించిన క్షణమే, ఈ ప్రసిద్ధి చెందిన ఆట ఊహించలేనంత ఉల్లాస కరంగా మారిపోయింది. ఇదంతా కాంపైన్ యొక్క ప్రధానమైన ఆలోచన "సమఝ్ కే బాహర్ హై, జైసే చుపా చుప్స్ స్వీట్ హై యా సోర్ హై"ని చూపించే క్షణంగా మారిపోయింది. కాంపైన్ గురించి పర్ఫెట్టీ వాన్ మిల్లే ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ గుంజన్ ఖేతన్ మాట్లాడుతూ, ఒగ్లీవి ద్వారా ఈ కాంపైన్ భావన రూపొందించబడిందని తెలిపారు.

## నటులు సత్యరాజ్, రమ్యకృష్ణన్‌లతో విప్రో డిష్‌వాష్ జెల్ 'జిఫ్ఫీ టెలివిజన్ ప్రకటన



**విజయవాడ మేజర్ న్యూస్ :** విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్‌కు చెందిన డిష్‌వాష్ జెల్ బ్రాండ్ 'జిఫ్ఫీ' కోసం దక్షిణాది స్టార్ నటులు సత్యరాజ్, రమ్యకృష్ణన్‌లతో వాణిజ్య ప్రకటనను రూపొందించారు. ఇది భారతీయ వంటగదుల్లో తరచూ ఎదురయ్యే జిడ్డుతో కూడిన నూనె మరకలను ఎదుర్కొనే జిఫ్ఫీ శక్తివంతమైన శుభ్రత సామర్థ్యాన్ని చూపిస్తుంది. ప్రతి వంటింట్లో ఎదురయ్యే జిడ్డు సమస్యకు వినోదభరితమైన పరిష్కారంగా తెరకెక్కించిన ఈ కథనం సత్యరాజ్‌ను ఓ శాంత స్వభావం గల చెఫ్‌గా చూపించి, వెంటనే గట్టిగా పోరాడే యోధుడిగా మలుస్తుంది. రమ్యకృష్ణన్ తనదైన అథారిటీ, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటారు. ఇద్దరూ కలిసి దుర్భరమైన నూనెతో ఏర్పడిన జిడ్డు మరకలపై దాడి చేస్తూ, జిఫ్ఫీని నమ్మదగిన, శక్తివంతమైన శుభ్రత మిత్రుడిగా పరిచయం చేస్తారు."శ్రమ లేకుండా శక్తివంతమైన శుభ్రత" అనే జిఫ్ఫీ ప్రధాన హామీ ఈ క్యాంపెయిన్‌లో స్పష్టంగా ప్రతిఫలిస్తోంది. లెమన్, గ్రీన్ లైమ్, ఎంజైమ్స్ అనే మూడు సుగంధిత వేరియంట్లలో జిఫ్ఫీ లభిస్తుంది. ఈసందర్భంగా విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఎస్. ప్రసన్నరాయ్ మాట్లాడుతూ, ఈ ప్రచారం ద్వారా తమ ఉత్పత్తి అసలైన విలువను వినోదాత్మకంగా చూపిస్తూనే, ప్రామాణికంగా చెప్పాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.

## సామ్‌సంగ్ గెలాక్సీ వాచ్ 8 సిరీస్ ప్రీ-ఆర్డర్లు ప్రారంభం



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ వాచ్ 8, గెలాక్సీ వాచ్ 8 క్లాసిక్‌లను విడుదల చేసింది. ఇది మొత్తం గెలాక్సీ వాచ్ శ్రేణిలో ఒక ప్రతిష్ఠాత్మక డిజైన్ గుర్తింపును కలిగివుంది. గెలాక్సీ వాచ్ అల్ట్రా యొక్క కుషన్ డిజైన్ ఆధారంగా నిర్మితమైన, ఈ సిరీస్ ఇప్పటివరకు అత్యంత సన్నని గెలాక్సీ వాచ్ ని కలిగి ఉంది. ఈ వాచ్ ల ఆవిష్కరణలో భాగంగా, సామ్‌సంగ్ ఆకర్షణీయమైన పరిచయ ధరలు, ప్రత్యేకమైన ప్రీ-ఆర్డర్ ప్రయోజనాలను అందిస్తోంది. ఈ నెల 9 నుంచి 24వ తేదీ మధ్య గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌ను ప్రీ-బుకింగ్ చేసుకునే వినియోగదారులు కొత్త గెలాక్సీ ఎస్, జెడ్ సిరీస్ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన మల్టీ బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా రూ. 12,000 వరకు అప్‌గ్రేడ్ బోనస్‌లు లేదా రూ. 15,000 వరకు మల్టీ-బై ఆఫర్‌లతో సహా అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అదనంగా, ప్రముఖ బ్యాంకులు, ఎన్బీఎఫ్సీలలో 18 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ అవకాశాలను కస్టమర్లు ఆస్వాదించవచ్చు.

## తక్కెళ్ళపాడులో పొలం పిలుస్తుంది

**ఎంపీడీవో జీ నితిన్**

**జగ్గయ్యపేట, జూలై 22,మేజర్ న్యూస్ :** మండలములోని తక్కెళ్లపాడు గ్రామ పంచాయతీలో "పొలం పిలుస్తుంది", పి 4 గ్రామ సభ కార్యక్రమంను మంగళవారం ఎంపీడీవో జీ నితిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమము లో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, మండల పరిషద్ అభివృద్ధి అధికారి జి. నితిన్, తహశీల్దార్ మనోహర్, తక్కెళ్లపాడు గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాస రావు, తక్కెళ్లపాడు పంచాయతీ కార్యదర్శి ఆర్. చంద్ర శేఖర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నా ఇల్లు నాకు ఇప్పించండి.. సారూ

### వృద్ధురాలి వేడుకోలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కడుపున పుట్టిన కొడుకు పాషాణ హృదయంతో ఇంటి నుండి గెంటివేశాడని,తన ఇంటిని తనకు ఇప్పించాలని పెనమలూరు మండలం గంగూరు గ్రామ నివాసి డొక్కు వెంకటేశ్వరరావు లేట్ భార్య నాగేశ్వరమ్మ జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. ఈ విషయమై సోమవారం పిజిఆర్ఎస్లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తన భర్త డొక్కు వెంకటేశ్వరరావు కు 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన ఆరుసెంట్ల భూమిలో ఇల్లు నిర్మించుకుని ఉంటున్నామని, తనకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, వారందరికీ వివాహాలు జరిగి పిల్లాపాపలతో వేర్వేరు చోట్ల హాయిగా ఉంటున్నారని, తన భర్త మరణించిన కొద్ది కాలానికి పెద్ద కుమారుడు కూడా మరణించాడని, నాలుగు సంవత్సరాల క్రితం తన చిన్న కుమారుడైన గంగాధరరావు తనని ఇంటి నుండి గెంటివేసాడని, అతనికి డోకిపర్రులోఇల్లు ఉండగా దానిని అద్దెకి ఇచ్చాడని, అతని కుమారుడు అమెరికాలో ఉంటున్నాడని అతనికి ఆర్థిక ఇబ్బందులు ఏమీ లేకపోయినా నా భర్త నుండి నాకు సంక్రమించిన ఆస్తిని కాజేద్దామను దురుద్దేశంతో నా ఇంటిని ఆక్రమించుకుని ఇంటికి వస్తే చంపుతానని బెదిరిస్తున్నాడని, తనకు హృదయ సంబంధ సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే నాలుగు వేల పెన్షన్ తో పాటు పెద్ద కుమారుని కుమారుడు, కుమార్తెల దయా దాక్షిణ్యాలపై బతక వలసి వస్తుందని, ఇల్లు అమ్మగా వచ్చిన వాటాల్లో సగం డబ్బు చిన్న కుమారునికి ఇచ్చి మిగిలిన డబ్బుతో ఆరోగ్యాన్ని బాగు చేసుకుంటానని ప్రాధేయపడినా వినడం లేదని,తన చిన్న కుమారుడు, చిన్న కోడలు వల్ల ప్రాణహాని ఉందని జిల్లా కలెక్టర్ న్యాయం చేస్తారన్న ఉద్దేశంతో ఈరోజు వినతి పత్రం సమర్పించానని తెలిపింది.

## రికార్డు స్థాయిలో గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, జెడ్ ఫ్లిప్ 7 ప్రీ-ఆర్డర్లు



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తాము ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈ స్మార్ట్‌ఫోన్‌లు రికార్డు స్థాయిలో ప్రీ-ఆర్డర్‌లను అందుకున్నాయని వెల్లడించింది. బ్రాండ్ ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు వినియోగదారుల నుంచి అపూర్వ స్పందన, ఆసక్తిని ఇది సూచిస్తుంది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈలు మొదటి 48 గంటల్లో 2,10,000 ప్రీ-ఆర్డర్‌లను పొంది, మునుపటి రికార్డులను బద్దలుకొట్టాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో గెలాక్సీ ఎస్25 సిరీస్ కోసం అందుకున్న ప్రీ-ఆర్డర్‌లకు దాదాపు సరి సమానంగా ఆర్డర్లను అందుకున్నాయి. కొత్త వన్ యుఐ 8, ఆండ్రాయిడ్ 16తో శక్తివంతమైన ఈ కొత్త పరికరాలు నిజమైన మల్టీమోడల్ ఏఐ అనుభవాలను అందిస్తాయని సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా అధ్యక్షుడు, సీఈఓ జెబి పార్క్ అన్నారు.

## నేషనల్ ఫుట్బాల్ ప్లేయర్‌గా సెలెక్ట్ అయిన గోపిశెట్టి కార్తికేయ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మన మచిలీపట్నం ఆణిముత్యం ఫుట్బాల్ ప్లేయర్ గోపిశెట్టి కార్తికేయ టెన్త్ క్లాస్ సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో చదువుకుంటూ నేషనల్ ప్లేయర్ కు సెలెక్ట్ అయ్యారు, మంచి ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకొని, కృష్ణాజిల్లాకు, మచిలీపట్నం పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, నగర ప్రజలు కోరుకుంటున్నారు.

## దాశరధికి గాంధీక్షేత్రంతో అవినాభావ సంబంధం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మహాకవి దాశరధి కృష్ణమాచార్యులకు గాంధీక్షేత్రం, మండలి కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని ప్రముఖ కవి, తెలుగు పండితులు డాక్టర్ గుడిసేవ కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక గాంధీక్షేత్రంలో గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో దాశరధి శత జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యువ నాయకులు మండలి వెంకట్రామ్ తో కలిసి దాశరధి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ దాశరధి రచించిన గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో టీసీ రేపల్లె రవీంద్ర, సింహాద్రి పవన్, ముళ్ళపూడి శ్రీను, మాధవ, గరికపాటి శ్రీనివాస్, రెడ్రౌతు కృష్ణబాబు, రేపల్లె వెంకట కృష్ణారావు, తుంగల శ్రీను పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందితో మంగళవారం జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి వి నాయుడుతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో మొత్తం ఎంతమంది విధులు నిర్వర్తించేది, ఎవరెవరు ఏ విభాగంలో చేసేది వారిని ముఖా ముఖి అడిగి తెలుసుకున్నారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యం.యం.సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీ.యంగన్న సిబ్బంది సెక్షన్స్, విధులను గురించి కూలంకషంగా వివరించారు.అనంతరం ఎస్పీ సెక్షన్ వారీగా ప్రతి ఒక్క రికార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ అన్ని సెక్షన్లలో పనిచేసే సిబ్బంది మీయొక్క రికార్డులన్నీ ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచాలని, ఏ ఒక్క సమాచారాన్ని ఎంట్రీ చేయడం లేట్ చేయవద్దని తెలిపారు. పెండింగ్ వర్క్ ఎప్పటికప్పుడు పూర్తిచేసి సిబ్బందికి అందవలసిన వాటిని సకాలంలో అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.పదవీ విరమణ చెందిన సిబ్బంది కి రావాల్సిన బెనిఫిట్స్ అందించడంలో గాని,మరణించిన సిబ్బంది యొక్క శాఖాపరమైన ప్రయోజనాలు వారి కుటుంబానికి అందజేయడంలో గాని జాప్యం వహించవద్దన్నారు.సీనియారిటీ లిస్ట్ అప్డేట్ చేయడం తో పాటు వారికి రావలసిన ప్రమోషన్లు సకాలంలో అందేలా మన వంతు కృషి చేయాలని తెలిపారు.సిబ్బంది సర్వీస్ బుక్ ఎంటర్ చేయడంలో గాని,మీ ద్వారా పోలీస్ అధికారులకు, సిబ్బందికి అందవలసిన సేవలను సకాలంలో అందేలా చూడాలని మీకు ఏ సహాయం కావాలన్నా చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని మీకు ఏ సమస్య వున్నా ధైర్యంగా తెలుపుకోవచ్చని ఎస్పీ తెలిపారు. మరీ ముఖ్యంగా పనిచేసే చోట మహిళలకు పూర్తి భద్రత కల్పించవలసిన బాధ్యత మనపై ఉందని, మహిళలకు విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయవచ్చని అన్నారు.

# పేదరికంలేని సమాజమే లక్ష్యంగా పి 4 సర్వే నిర్వహించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదలను గుర్తించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా సచివాలయ సిబ్బంది పని చేయాలి.సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి.ప్రభుత్వం ఏర్పాటు చేసిన బంగారు కుటుంబాలను గుర్తించి వారికి సహకరించవలసిన సూచనలను తెలియజేయుటగాను మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సచివాలయంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో బంగారు కుటుంబాలపై 45వ డివిజన్ సచివాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్, ఎం. గోపాల్ రావు విచ్చేసి సమావేశంలో మాట్లాడుతూ.పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా ప్రతి సచివాలయ పరిధిలో బంగారు కుటుంబాలను ఐడెంటిఫై చేసే బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉంది అన్నారు.మన రాష్ట్రాన్ని సమతుల్యంగా అభివృద్ధి చేయడం, సంపన్నులు... పేదలను ఒకే వేదిక పైకి తీసుకురావడం పి 4 పథకం ప్రధాన లక్ష్యం అని అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదిగి సమాన అవకాశాలు పొందే విధంగా పి 4 పథకం నకు ప్రభుత్వం రూపకల్పన చేసింది అన్నారు. పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, పేదల జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న వారిని గుర్తించి పేదరికం ను దూరం చేయడమే లక్ష్యంగా ఈ పథకం గురించి సచివాలయ సిబ్బంది ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి అన్నారు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, డివిజన్ పెద్దలు, ఆర్ వి ఎస్ మురళీధర్, డాక్టర్ బొల్లా ప్రసాద్, కాశీపట్నపు రఘు తదితరులతో పాటుగా, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్, కె. ఎస్. ప్రసాద్, 45వ డివిజన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతల ఏక పక్ష ధోరణిపై అధిష్టానంకు పిర్యాదు చేసిన ఆలయ మాజీ చైర్మన్ నూతల పాటి..





పెనుగంచి ప్రోలు, జూలై 22, మేజర్ న్యూస్ : గ్రామంలో పెనుగం చిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల వెంకటసీతారామయ్య ఏక పక్ష నిర్ణయాల పైజగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మాజీ మంత్రి కె.డి.సి.సి జిల్లా బ్యాంక్ ప్రెసిడెంట్, తెలుగుదేశం జిల్లా పార్టీ ప్రెసిడెంట్ నెట్టెం రఘు రామ్ కీ తెలియజేశానని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్, తెలుగు దేశం పార్టీ నాయకుడు నూతల పాటి, చెన్న కేశవరావు విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవనీయులైన తెలుగుదేశం పార్టీ పెద్దలకు పెనుగంచిప్రోలు మండలంలో చింతల వెంకట సీతారామయ్య చేసే పనులు ఏక పక్షముగా ఉంటున్నవి, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాల యంనకు వచ్చే భక్తులను పాటదారులు బాధ పెట్టుచున్నా భక్తుల ఇబ్బందులు పట్టించుకోకుండా పాటదారులకు మద్దతుగా వ్యవహరిస్తున్నారని దీని ఫలితంగా వారు ఎక్కడ అందితే అక్కడ దోచుకోవడం అలవాటైపోయిందని, గ్రామములో అక్రమ వ్యాపారం కూడా చింతల చెప్పిన వారే చేసుకోవాలి అని జులుం ప్రదర్శిస్తున్నారని,ఎంతో ఆదరణీయముగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఉచిత ఇసుక అందాలి అని ఇసుక విధానం ప్రవేశపెడితే అక్కడ కూడా ఏక పక్షంగా జేసీబీ, ప్రొక్లెయిన్లు పెట్టించి ట్రాక్టర్ లోడ్‌కి 500 రూ పాయలు వసూలుస్తున్నారని, ఇటువంటి కార్యక్రమములు మానుకోకుంటే ప్రత్యక్షముగా అడ్డగించుతానని ఎమ్మెల్యేకి మాజీ మంత్రికి తెలిపి నట్లుచెన్నకేశవరావు తెలియచేశారు.

## అకాల వర్షానికి కుదేలైన చిరు వ్యాపారులు





పెనుగంచిప్రోలు, జూలై 22, మేజర్ న్యూస్ : చిరు వ్యాపారుల గోడు అగమ్యగోచరం. ఎవరికీ చెప్పుకోలేని వర్ణనాతీతం అడుగడుగునా వీరు బలిఅ వాల్సిందే.కానీ నెల వచ్చేసరికి అద్దెలు మాత్రం వసూలు చేస్తున్న అమ్మవారి ఆలయ సిబ్బంది వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. అనేక రకాలుగా నష్టపోయి వేరే జీవనా ధారం లేక షాపులు నిర్వహించుకున్న వీరికి ఆ ప్లేస్ అంతా ఆక్రమితం అవ్వటం.శుక్రవారం, ఆదివారం వస్తే అనేక వాహనాలు ఆ షాపులకు అడ్డంగా పెట్టడం వలన వ్యాపారాలు జరగక వీరు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈరోజు కురుస్తున్న వర్షాలకు బేరాలు లేక లబోదిబో మంటున్నారు రోజువారి చీటీలు, వారాంతం చీటీలతో తట్టుకోలేకపోతు న్నామని వారు బాధపడుతూ పాత్రికేయులకు తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని చదును చేసి షాపులు ముందు ఎలాంటి వాహనా అలాంటివి పెట్టకుండా ఉండేలా చూడాలని షాపుల వారికి సరైన సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులను కోరుతున్నారు.

# ఏఎంసీ చైర్మన్ నియామకంపై హైకోర్టును ఆశ్రయించిన ఎస్సీ మహిళ



**జగ్గయ్యపేట జులై 22 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ప్రభుత్వ నిధనలకు విరుద్ధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడంపై పట్టణానికి చెందిన దళిత మహిళ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానాన్ని( హైకోర్టును) ఆశ్రయించడం జరిగిందని ఆమె మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పదవులను లాక్కోవడానికి సిగ్గు లేదా...? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగేతర పదవులు అనేకం ఉండగా దళితులకు కేటాయించిన చైర్మన్ పదవికి ఆశపడడం ఎంతవరకు సమంజసం అని ఆమె అన్నారు. ఈ నిర్ణయం దళితులను మోసం చేసి దళితులకు అన్యాయం చేయడమేనని అన్నారు. 40 సంవత్సరాల మార్కెట్ యార్డ్ చరిత్రలో మొట్టమొదటిసారిగా భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీలకు ఇటీవల కలెక్టర్ జీవో విడుదల చేయటం జరిగింది.

### రాజ్యాంగ పదవులను లాక్కోవటానికి సిగ్గు లేదా.....?

కానీ కొందరు రాజకీయ స్వార్థ పరులు ఎస్సీ రిజర్వుడు అయిన చైర్మన్ పదవిని ఓసి క్యాటగిరికి మార్పించడం వల్ల గండ్రాయి గ్రామానికి చెందిన కొరారు సత్యనారాయణ ప్రసాద్ కు ఇచ్చినట్లు కొన్ని పత్రిక ప్రకటనలో ప్రచురించడం జరిగింది. ఇది కచ్చితంగా ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధమే. జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళలకు కేటాయించిన దానిని వారికి వ్యతిరేకంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన కొరారు సత్యనారాయణ ప్రసాద్ నియామకంపై హైకోర్టులో రిట్ దాఖలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ రిట్‌లో గెజిట్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, మార్కెట్ యార్డ్ డిపార్ట్మెంట్ సెక్రటరీ, జగ్గయ్యపేట ఏఎంసీ వారిని ఈ రిట్‌లో ప్రతినిధులుగా చేర్చడం జరిగిందని ఆమె తెలిపారు. ఎస్సీ మహిళలకు రిజర్వేషన్ చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కమ్మ సామాజిక వర్గానికి చెందిన కొరారు సత్యనారాయణ ప్రసాద్ కేటాయించడానికి ఎస్సీ సామాజిక వర్గం అందరూ వ్యతిరేకిస్తూ కుటిల రాజకీయాలు చేసి ఎస్సీల ఓట్లపై గెలిచి వారికి వ్యతిరేకంగా కమ్మ సామాజిక వర్గానికి చైర్మన్ పదవిని కట్టబెట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని ఎస్సీలందరు ముక్తకంఠంతో అన్నారు. అలాంటి దళిత ద్రోహులపై హైకోర్టులో త్వరలో చర్యలు తీసుకోవాలని ఆమె తెలియజేశారు. ఇప్పటికైనా దళితులంతా ఏకమై మన సమాజానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని ఆమె కోరారు. కనుక జిల్లా అధికారులతో పాటు రాజకీయ నాయకులు కూడా పునరాలోచన చేసి దళితులకు కేటాయించిన చైర్మన్ పదవిని వారికే దక్కేలా చర్యలు తీసుకోవాలని వారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ఆమె అన్నారు.



## ఘనంగా సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలు

**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి మండల కన్వీనర్ గరికపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, బుల్లి, కేకు కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న వైసిపి నాయకులుకార్యకర్తలు మోపిదేవి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలు మోపిదేవి లో మంగళవారం ఘనంగా నిర్వహించారు ప్రధాన సెంటర్లో వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేసి భారీ కేక్ కట్ చేసి సింహాద్రి రమేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సీట్లు మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గరికపాటి వెంకటేశ్వరరావు, బుల్లి, బందారు సూరిబాబు, లింగం జగదీష్, మోర్ల శ్రీనివాసరావు, రాజులపాటి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

**కోడూరులో..**



**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలు కోడూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం కేకు స్వీట్స్ పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో రమేష్‌తో పాటు జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ,కోడూరు మండల పార్టీ కన్వీనర్ పరిచే మాధవరావు,వైఎస్ఆర్సిపి నాయకులు బదే హేమ గంగాధర్,విశ్వనాధుని సత్యనారాయణ, వెన్న ప్రసాద్,, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై విపత్తు ప్రమాద తగ్గింపు సమీక్ష





**నందిగామ, జులై 22, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు డిసాస్టర్ రిస్క్ రిడక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం (విపత్తు ప్రమాద తగ్గింపు శిక్షణ కార్యక్రమము) నందిగామ పురపాలక సంఘం ఆధ్వర్యంలో "బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్"లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ లోవరాజు మాట్లాడుతూ రానున్న 5 రోజులలో బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నదని, నందిగామ పురపాలక సంఘం పరిధిలో లోతట్టు ప్రాంతాలలో నష్టములు సంబవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది అని తెలిపారు. అంతేకాకుండా శిధిలావస్థలో వున్న ఇండ్లను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించుటకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పురపాలక సంఘం పరిధిలో అత్యవసర సేవల క్రింద ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సచివాలయ సిబ్బందిని కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్‌లో షిఫ్ట్ వారిగా విధులు నిర్వర్తించుటకు గాను నియమించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. ఫణి శ్రీనివాసరావు, మేజేజర్ దేవి, టౌన్ ప్లానింగ్ సూపర్ వైసర్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 25 నుండి శ్రీకొండలమ్మ ఆలయంలో శ్రావణమాస మహోత్సవాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ది.25.07.2025 నుండి ది.23.08.2025 వరకు శ్రావణమాస మహోత్సవాలు నిర్వహించబడుచున్నవి. ప్రతిరోజు ఉదయం శ్రీ అమ్మవార్లకు దేవస్థానం ముఖ్య అర్చకులు శివ సంతోష్ శర్మ,అసాదు టి. వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఉదయం గం.6ల నుండి గం. 7.30ని.ల వరకు సహస్రనామ కుంకుమార్చనలు, ప్రతి శుక్రవారం ఉదయం పంచామృత అభిషేకములు, సహస్రనామ కుంకుమార్చనలు, సాయంత్రం పంచహారతులు నిర్వహిస్తారు. ది.15.08.2025 శుక్రవారం ఉదయం గం.9లకు మహిళలచే సామూహిక వరలక్ష్మి వ్రతములు అనంతరం వ్రతము చేసుకొన్న మహిళలకు అన్నప్రసాద వితరణ జరుగునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## కళ్లెంవారిపాలెంలో ఇంటింటికి తిరిగిన టిడిపి నాయకులు

**తోట్లవల్లూరు జులై 22 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్ ల ఆదేశాల మేరకు మండల పరిధిలోని కళ్లెంవారి పాలెం గ్రామంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లెం వంశీకృష్ణారెడ్డి తోపాటు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి గత ఏడాదికాలంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అలాగే గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

## చల్లపల్లిలో ఘనంగా సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలు చల్లపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేసి భారీ కేకు కట్ చేసి సింహాద్రి రమేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు మిఠాయిలు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీరం సత్యనారాయణ(నాని), మైనార్టీ సెల్ అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ అర్షద్, మండల మహిళా అధ్యక్షురాలు బొందలపాటి లక్ష్మీ, మోపిదేవి ద్వారకానాథ్, మత్తి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం దుర్గ ప్రసాద్, వెనిగళ్ళ తారక జగదీష్, మోదుమూడి కుటుంబరావు, ఎస్సీ సెల్ నాయకులు జుజ్జువరపు భాగ్యరావు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన జనసేన నాయకులు



**పామర్రు జులై 22 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా మండల పరిధిలోని ఉండ్రపూడి అడ్డరోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో జనసేన పార్టీ నాయకులు మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిగా విడుదలవుతున్న హరిహర వీరమల్లు చిత్రం ఈనెల 24వ తేదీన విడుదల అవుతోందన్నారు. ఈ చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ చిత్రం భారత దేశంలోనే చరిత్ర సృష్టించే ఒక సందేశాత్మకమైన చిత్రంగా ఉండాలని తాము కోరుకుంటున్నా మన్నారు. ఈ సందర్భంగా నరేష్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సినిమా పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధరరావు, రాపర్ల ఎంపిటిసి సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, ఉండ్రపూడి పిఎసిఎస్ అధ్యక్షులు కొమ్మనబోయిన హేమ ప్రకాష్, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొతరం పారిశుద్ధ్యంపై స్వచ్ఛసర్వేక్షన్ సెంట్రల్ టీమ్ సర్వే



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం కొతవరం గ్రామపంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా గ్రామపంచాయతీలో గల ప్రభుత్వ భవనాల్లో అనగా స్కూల్స్, అంగన్వాడి, సచివాలయం, గ్రామపంచాయతీ, పి హెచ్‌సిలో శానిటేషన్ నిర్వహణ ఎలా జరుగుతుంది అని సెంట్రల్ టీం సభ్యులైన రవి వర్మ, టీం మంగళవారం గ్రామంలో సర్వే నిర్వహించి ఉన్నారు. మండల అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ ఎజెఎల్ నరసింహారావు, కార్యదర్శి జయలక్ష్మిల సమక్షంలో రవి వర్మ టీమ్ కొతరం గ్రామంలో గ్రామస్తుల నుంచి మరుగుదొడ్ల నిర్వహణ, చెత్త సేకరణ వగైరాలు జరుగుచున్న వివరాలను గ్రామస్తులనడిగి తెలుసు కున్నారు. గ్రామస్తులు శానిటేషన్ నిర్వహణ బాగుందని, మరుగుదొడ్లను సక్రమంగా వాడుతున్నామని తమ అభిప్రాయాన్ని వర్మ టీమ్ సభ్యులకు తెలిపారు.

## పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖల సమీక్షలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్,, గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్.డబ్ల్యు.ఎస్) శాఖల అధికారులతో సమీక్ష సమావేశం లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఈ సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ శాఖల పరిధిలోని పలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాలు తీవ్రంగా పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా తగు పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశం చారు. ఎన్డీఏ కూటమి నేతలు, పాల్గొన్నారు.



## దేశభక్తిని పెంపొందించే "జాతీయ జెండా దినోత్సవం"



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** భారతదేశం త్రివర్ణ పతాకాన్ని స్వీకరించిన రోజును పురస్కరించుకుని గుడ్లవల్లేరు శ్రీసాయి విద్యా నికేతన్‌లో జాతీయ జెండా దినోత్సవాన్ని జరుపుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేసిన శ్రీసాయి విద్యా నికేతన్ కరస్పాండెంట్ సింగంశెట్టి ఆదినారాయణ విద్యార్థులతో మాట్లాడుతూ జాతీయ జెండా దినోత్సవం జరుపుకోవడం దేశభక్తిని మరింత తగా పెంచుతుందని, జెండా యొక్క ఐక్యత, ధైర్యం, సత్యం యొక్క ప్రతీకను నొక్కి చెబుతుందన్నారు. అలాగే జాతీయ విలువలను, సరైన మర్యాద ద్వారా జాతీయ జెండాను గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ దాని వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు దేశభక్తి గేయాలను ఆలపించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయానికి ఇన్వర్టర్ బహుకరణ



**పెదపారుపూడి జులై 22 మేజర్ న్యూస్ :** మహేష్ మండల పరిధిలోని మహేశ్వరపురం గ్రామానికి చెందిన దాత మలిరెడ్డి ఆజా బాబు తహసిల్దార్ కార్యాలయానికి 45 వేల రూపాయలు విలువ కలిగిన ఇన్వర్టర్ ను బహుకరించారు. మహేశ్వరపురం గ్రామానికి చెందిన మలిరెడ్డి పద్మావతి జ్ఞాపకార్థం ఆమె భర్త ఆజా బాబు మంగళవారం పెదపారుపూడి తహసీల్దార్ కార్యాలయంలో వీటిని తహసిల్దార్ శ్రీను నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీను నాయక్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లేనప్పుడు కార్యాలయంలో తాము పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఆజా బాబు తన దాతృత్వంతో ఇన్వర్టర్ ను అందించడం అభినందనీయమని పేర్కొంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి శుభాష్ అనుచరుల అరాచకాలు అరికట్టాలి





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, అయినవిల్లి మండలం వెలమల పల్లికి చెందిన దోనిపాటి మహేష్ అనే దళిత యువకుడ్ని మంత్రి అనుచరుడైన ఎర్రమిల్లి విజయ్, రాయల్ కాలేజీ యాజమాన్యం 15 మంది కలిసి సెటిల్మెంట్ పేరుతో ఒంటరిగా పిలిచి ఉద్యోగం ఇవ్వకపోతే మమ్మల్ని ప్రశ్నిస్తావా అంటూ రౌండప్ చేసి విచక్షణ రహితంగా కర్రలతో కొడుతూ కులం పేరుతో తిడుతూ హింసించడాన్ని కృష్ణా జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల దగ్గర లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ మోసపోయిన వారిపై తిరిగి దాడులు చేయడం అమానుషం అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటే డబ్బులు చెల్లించిన బాధితులు ఉద్యోగం రాలేదని ప్రశ్నిస్తే వారిని క్రూరంగా హింసిస్తున్న మంత్రి సుభాష్ అనుచరులు, అమలాపురం రాయల్ కాలేజీ యాజమాన్యం పై జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వారు తగిన చర్యలు తీసుకోవలన్నారు. బాధితుడు మహేష్ ను తీవ్రంగా కొడుతున్న వీడియో ఒకటి వైరల్ కావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చిందని ఇలా వెలుగులోకి రాని ఘటనలు ఎన్నో ఉంటాయని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా దళితులపై దాడులు మాత్రం ఇలాగే జరుగుతున్నాయని గోవర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అరాచక పాలన చేసేందుకు ప్రజలు మీకు అధికారం ఇస్తున్నారా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ ఘటనపై స్థానిక మంత్రి సుభాష్ వెంటనే స్పందించాలని, రాష్ట్ర హోం మంత్రి చట్టపరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలకు స్వస్తి చెప్పాలంటే ప్రత్యక్షంగా కారణమైన రాయల్ కాలేజ్ గుర్తింపును రద్దు చేస్తూ, మంత్రి అనుచరులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గోవర్ధన్ డిమాండ్ చేశారు.

## ఘనంగా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు జన్మదిన వేడుకలు

**నందిగామ, జులై 22, మేజర్ న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పట్టణ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొని మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు జన్మదిన కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాలయం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొలహాలంగా ఆయన పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పార్టీ నాయకులు జగన్మోహనరావు సేవలను కొనియాడారు.పార్టీ పెద్దలు నాయకులు, అందరూ డాక్టర్ మొండితోక జగన్మోహనరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఇంటింటికి వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే



**పామర్రు జులై 22 మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం పామర్రు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల నుండి అనారోగ్య కారణాలను తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే దాదాపు రెండు కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆరోగ్య సంరక్షణ కోసం అందజేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. దీనిలో భాగంగానే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా వెనుకబడి ఉండి అనారోగ్యంతో చికిత్స చేయించుకునేందుకు ఇబ్బందులు రూపాయలు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. దీని ద్వారా ప్రజలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని యలకుర్రు గ్రామంలో యార్లగడ్డ పవన్ కుమార్ కు 20వేల రూపాయలు, యెనికేపల్లి మల్లేశ్వరరావుకు 50 వేల రూపాయలు, నిభానుపూడి గ్రామంలో అబ్దుల్ రిజ్వాన సుల్తానాకు 35 వేల రూపాయలు, పెరిసేపల్లి గ్రామంలో కూరపాటి శ్రీనివాసరావుకు 30,786 రూపాయలు, కలపాల ప్రవీణ్ కుమార్ కు 42,638 రూపాయలు, పామర్రు టౌన్ లో దేవిరెడ్డి వెంకట నాగలక్ష్మి కి 35,227 రూపాయలు, గాదిరెడ్డి గీతాంజలి కి 20 వేల రూపాయలు, పామర్రు శివారు కూర్మాపురం కు చెందిన సూదులగంటి వీరయ్య కు 20వేల రూపాయలు, దాసు ఆదియ్య కు 38,727 రూపాయలు వంతున విడుదలైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయా కుటుంబాలకు స్వయంగా కుమార్ రాజా అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు, మండపాక శంకర్ బాబు, పరసా సుబ్రహ్మణ్యం, మంతెన రామాంజనేయులు, వీరంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాజ్ బాబా ఉర్సు మహోత్సవం





**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న సూఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా దివ్య ఆశీస్సులతో జంపని గ్రామంలో ఏఏ బి ఎస్ టి ఏ దర్బార్ పీఠాధిపతి అతా మహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరి బాబా నిజాం బాబా వారి ఆధ్వర్యంలో వందలాదిమంది భక్తులతో నాగపూర్ షరీఫ్ లో ఉన్న తాజుద్దీన్ తాజుల్ ఔలియా వారి 103వ ఉర్సు మహోత్సవానికి తరలి వెళ్లారు. నిజాం బాబా వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం పది గంటల నుండి నిత్యన్న దానం 24 గంటలు కొనసాగుతోంది. ఉర్సు మహోత్సవానికి వచ్చే భక్తులకు కుల, మతాలకు అతీతంగా వేలాదిమందికి కడుపునిండా భోజనం పెట్టి పంపిస్తూంటారు. భారీ సంఖ్యల్లో తరలివస్తున్న భక్తులకు ఎంతో ప్రేమతో ఆప్యాయతతో పిలిసి అన్న ప్రసాదాన్ని అందిస్తున్నారు. ఇలానే సుమారు పది రోజులు కొనసాగుతోంది. పకీర్లతో మేళ తాళాలతో డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా తాజుద్దీన్ బాబా వారికి చాదర్, పూలు, గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. నిజాం బాబా మాట్లాడుతూ ఇంతటి మహత్తరమైన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అంటే ఇదంతా మహనీయులు సూఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి దివ్య ఆశీస్సులే అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జానీ షాతా జ్ ఖాదరి, భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ హయంలోనే వ్యవస్థలు నాశనం



**పెదన,మేజర్ న్యూస్ :** వైసీపీ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ పూర్తిగా అస్తవ్యస్తం అయ్యాయని మన రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్క దానిని సరి చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడుపుతూ గాడిన పెడుతున్నారని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణంలో గల7,8 వార్డులలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలు అడగనా వైసీపీ చేసిన అరాచకాల గురించి తెలుపుతున్నారని వారి హయాంలో అభివృద్ధి పూర్తిగా శూన్యమని ప్రజల వాపోతున్నారని చెప్పారు.ప్రపంచం గర్వించదగ్గ రాజధానిగా అమరావతి రూపొందనుంది అని గతంలో మున్సిపల్ మంత్రిగా పెడన వచ్చినప్పుడు ఏఐఐబి నిధులతో సమగ్ర మంచినీటి పథకం మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసిందని అన్నారు. తిరిగి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పథకాన్ని అమలు చేయాలని అందులో భాగంగా ఈ నెల లో టెండరు ప్రక్రియ కూడా పూర్తి కానుందని తెలిపారు.పట్టణంలో డ్రెయిన్లు కోసం రూ.2కోట్లు, %వాజ% కమ్యూనిటీ హాలు కోసం మరో రూ. 20లక్షలు తక్షణమే మంజూరు చేస్తానన్నారు. అనంతరం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన మున్సిపాలిటీ అతి పేద మున్సిపాలిటీ అని ఆర్థిక వనరులు తక్కువగా ఉన్నందున అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి నారాయణ రావు ని కోరగా తక్షణమే వివిధ పనులు నిమిత్తం మంత్రి నారాయణ 2 కోట్ల 20 లక్షలు మంజూరు చేయడం పట్ల కాగిత కృష్ణప్రసాద్ మంత్రి నారాయణ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సభకు మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ టి సి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగితే ఏమీ లేవని చంద్రబాబు నాయుడు కి మద్దతు తెలుపుతున్నారని, సైకో పాలనలో అడుగడుగున భయపడుతూ ఉన్నామని నేడు చంద్రబాబు పాలనలో కంటి నిండా నిద్రపోతున్నట్టు ప్రజలు తెలుపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, కమ్మగంటి వెంకటేశ్వరరావు( బాబు) పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య రావు, పరసా జితేంద్ర,వహబ్ ఖాన్, పన్ను, ఎర్ర రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారు, గ్రామస్తులు, యూనిట్, బూత్, ఇన్చార్జులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 5వ తేది నిరసనలను జయప్రదం చేయాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేయాలంటూ ఆగస్టు 5వ తేదీన చేపట్టిన నిరసనలను జయప్రదం చేయాలని పలువురు అన్నారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ప్రజావేదిక ఆధ్వర్యంలో ఏపీ రైతు సంఘం నాయకులు హనుమాన్ల సురేంద్రనాథ్ బెనర్జీ, సిఐటియు నాయకులు మహమ్మద్ కరీముల్లా అధ్యక్షతన జరిగిన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులు లబో దిబో అంటున్న వారి గోడు పట్టించుకోకుండా స్మార్ట్ మీటర్ల వల్ల పారదర్శకత ఏర్పడుతుందని అధికారులతో ప్రభుత్వం అసత్య ప్రకటనలు చేస్తుందని అన్నారు.విద్యుత్ ఛార్జీలు పెంచమని కట్టు కథలు చెప్పి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ఇప్పటికే రు.15485 కోట్లు భారం మోపారు అన్నారు. అదనపు చార్జీలకు గత ప్రభుత్వాలదే బాధ్యతని వైసిపి, టిడిపి ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలపై వేల కోట్ల భారాలు వేస్తున్నారన్నారు. ట్రూ అప్, సర్దుబాటు చార్జీల విధానానికి స్వస్తి పలకాలన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ అడ్డాడ ప్రసాద్ సామాన్యులకు ఏమి ఉపయోగం లేదని, ప్రజాస్వామ్య దేశంలో ప్రజలను బానిసలుగా మార్చేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపాయన్నారు. వాట్ మీటర్ల బిగింపులకు వ్యతిరేకంగా ప్రజా పోరాటం చేయక తప్పదని ఈనెల 5వ తేదీన జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొని కోరారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు బిగింపు విషయంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు యుద్ధనపూడి మధు, వేమూరి రత్నగిరి, ఆర్యవైశ్య సంఘంఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి వరద హరగోపాల్, రైతు సంఘం నాయకులు నంద్యాల ప్రభు,, అంబేద్కర్ వాది దాసి సీతారామరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. కేరళ మాజీమంత్రి కామ్రేడ్ వి. ఎస్ అచ్యుతానందం మృతి పట్ల మౌనం పాటించి, నివాళులర్పించారు. సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడమైనది.

## ప్రజలకు మరింత చేరువలో పోస్ట్ ఆఫీసులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలను అందించడానికి భారత ప్రభుత్వ తపాలా శాఖ వారు అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ని ఫేస్ 1లో భాగంగా అవనిగడ్డ హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో ప్రారంభించారు. ఈ సందర్భం గా మచిలీపట్టణం పోస్టల్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ కొత్త టెక్నాలజీ ద్వారా ప్రజలు తమ ఇంటి వద్ద నుంచే రిజిస్టర్ లెటర్స్ లేదా స్పీడ్ పోస్టులను బుక్ చేసుకోగలరని, అలాగే ఎస్ఎంఎస్, ఈమెయిల్ ద్వారా బుకింగ్, డెలివరీ కు సంబంధించిన అప్డేట్స్ను ఎప్పటికప్పుడు పొందగలరని తెలిపారు ఈ సాఫ్ట్వేర్ ద్వారా ఓటీపీ లేదా ఆధార్ ఆధారితంగా డెలివరీను ప్రజలు ఎంచుకోవచ్చని, యూపీఐ ద్వారా నగదు లావాదేవీలు చేసే సౌకర్యం కూడా కలదని తెలియచేసారు. ప్రజలు ఈ సేవలను తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ సూపరింటెండెంట్ నాగరాజు, పోస్ట్ మాస్టర్ సుధాకర్, డిప్యూటీ పోస్టుమాస్టర్ నాగేశ్వరరావు తపాలా సిబ్బంది, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

## నాసా కాంటెస్ట్‌లో సత్తా చాటిన శ్రీచైతన్య



**గన్నవరం, జూలై 22, మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపేటలోని శ్రీ చైతన్య స్కూల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే నాసా ప్రాజెక్టులో భాగంగా విధియా అనే ప్రాజెక్టుకి తమ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రధానో పాధ్యాయురాలు గాయత్రీదేవి తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను సోమవారం అభినందిస్తూ షీల్డ్ అండ్ గోల్డ్ మెడల్స్ తో సత్కరించారు. ఈ సంధర్భంగా ప్రధానో పాధ్యాయురాలు మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. ఇది విద్యార్థుల నైపుణ్యాన్ని, అంకిత భావాన్ని తెలియ చేస్తుందన్నారు, ఈ క్యాక్రమంలో అకడమిక్ జీఎం మురళీకృష్ణ,ఆర్ ఐ ధీరేంద్ర, కోఆర్డినేటర్ జె. శ్రీనివాసరావు,డీన్ నీరసింహులు,నాసా ఇన్చార్జి సల్లా ఉద్దీన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు పక్కా ఏర్పాట్లు చేయాలి



**గన్నవరం (ఉంగుటూరు), జూలై 22, మేజర్ న్యూస్ :** రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో జరగనున్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఏఎస్పీ సత్యనారాయణ, రాష్ట్ర గవర్నర్ ఎడిసి మేజర్ అమన్ దీప్ సింగ్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి రామచంద్రరావు ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. ఆ రోజు రాష్ట్ర గవర్నర్ స్వర్ణ భారత్ ట్రస్టు వెలుపల పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆడిటోరియంలోనికి ప్రవేశిస్తారని, అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద విశ్వవిద్యాలయ ఉపకులపతి, బోర్డు సభ్యులు, ప్రొఫెసర్లు, ముఖ్యఅతిథి తదితరులతో గ్రూప్ ఫోటో దిగుతారని తెలిపారు. అనంతరం ఆయన అక్కడ నుంచి బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని, డిగ్రీలు పూర్తి చేసుకున్న పీజీ, యూజీ విద్యార్థులకు పట్టాలు అందించడం, రాష్ట్ర గవర్నర్, ముఖ్య అతిథి ప్రసంగం ఉంటాయన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ, గవర్నర్కు గ్రీన్ రూమ్ ఏర్పాటు, వేదికపైన సీటింగ్, వేదిక అలంకరణ, పిఏ సిస్టం, ఎల్ఈడి స్క్రీన్లు, లైవ్ కవరేజ్, ఇంటర్నెట్ తదితర అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రస్టు ఆవరణలో వైద్య శిబిరంతో పాటు అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆడిటోరియం వెలుపల విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమాన్ని వీక్షించేందుకు వీలుగా ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ శర్మిష్ఠ, అగ్నిమాపక శాఖ అధికారి యేసురత్నం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షేక్ షాహిద్ బాబు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు తదితరులు ఉన్నారు.

## త్వరలో ఆధ్యాత్మిక వేదపాఠశాల నిర్మాణానికి సన్నాహాలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** భారతీయ సనాతన ధర్మము, ఆధ్యాత్మిక సేవలు అందించుటకై తాడేపల్లి పెద్ద ఆశ్రమంలో త్వరలో ఆధ్యాత్మిక వేదపాఠశాల కట్టుటకు సన్నాహాలు చేస్తున్నట్లు పెద్దాశ్రమ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు కావూరి కోదండరామయ్య, మొవ్వ శ్రీరామమూర్తి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవ్యాసాశ్రమము ఏర్పేడు, తిరుపతి జిల్లా కేంద్రీయ విశ్వవిద్యాలయం ద్వారా గణితము, సాంప్రదాయ శాస్త్రములు, కంప్యూటర్ల పాఠ్యాంశములతో శిక్షణ సనాతన వేదపాఠశాలను శ్రీమలయాళస్వామి పెద్దాశ్రమ ము తాడేపల్లి ప్రాంగణములో నిర్మాణము చేపట్టటం ఎంతో ఆనందంగా ఉందనీ వారు తెలిపారు. అలాగే భారతీ సనాతన ధర్మమును విశ్వసించే వారు 10వ తరగతి ఉత్తీర్ణులైన అన్ని కులములు వారు గణితము, సాంప్రాదాయ శాస్త్రములు, కంప్యూటర్ పాఠ్యాంశముల సబ్జెక్టుల పై 2సం. ప్రాక్ శాస్త్రి కోర్సు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. పై పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అధికారిక యోగ్యతాపత్రము అందించునున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచిత భోజనము, వసతి సదుపాయలతో పాటుగా అన్ని ఖర్చులు యాజమాన్యమే భరించి పూర్తి శిక్షణను అందిస్తుందన్నారు.

## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం



**పామర్రు జులై 22 మేజర్ న్యూస్:** పామర్రు మండలం బల్లిపర్రు గ్రామానికి చెందిన కలపాల జేమ్స్ కుమారుడు పదో తరగతి విద్యార్థి జోయల్ (15) పాఠశాలకు వెళుతుండగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆ కుటుంబానికి స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా ఆర్థిక సహాయాన్ని అందించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ద్వారా లక్ష యాభై వేల రూపాయల నగదును పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మృతుని తండ్రి జేమ్స్ కు అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, బల్లిపర్రు గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదానానికి రూ.25వేల విరాళం..



**జగ్గయ్యపేట,జూలై 22,మేజర్ న్యూస్ :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో తీరునగరి కొండపై వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థా నంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకమునకు ఖమ్మం వాస్తవ్యులు తోటకూర రమేష్, స్ఫూర్తి దంపతులు 25,001 విరాళముగా అందజేసి ఉన్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ సిబ్బంది శ్రీ వెంకటేశ్వరస్వామివారి ప్రసాదములు,శేష వస్త్రములు అందజేయడం జరిగినదని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణా ధికారి నూతక్కి వెంకట సాంబశివరావు తెలియజేశారు.

## లీగల్ సెల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జగన్మోహనరావు జన్మదిన వేడుకలు



**నందిగామ, జులై 22, మేజర్ న్యూస్:** పట్టణం లోని కోర్టు ప్రాంగణం లో నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పుట్టినరోజు సందర్భంగా ఆయన జన్మదిన కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సీనియర్ నాయకులు, కన్నీకంటి జీవరత్నం, రంగారావు,షేక్ సైదా, పింగళి నరసింహారావు,బండి మల్లిఖార్జునరావు,కోటి, నంద్రు శ్రీరామూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోండి

## రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి



**విజయవాడ/ఢిల్లీ, మేజర్ న్యూస్ :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, అమృత భారత స్టేషన్ 2.0 పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నీతి ఆయోగ్ మంజూరు చేసిన నిధులను రైల్వే శాఖ ద్వారా త్వరితగతిన విడుదల చేయించాలని రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ కు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ ను రైల్ భవన్‌లోని ఆయన కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం కలిశారు..ఈ సందర్భంగా రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. అనంతరం విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ తో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. విజయవాడ రైల్వే డివిజన్‌లో పెండింగ్ లో వున్న లెవెల్ క్రాసింగ్ నెం. 316 (విజయవాడ - గుణదల), లెవెల్ క్రాసింగ్ నెం. 147 (రాయనపాడు - కొండపల్లి), లెవెల్ క్రాసింగ్ నెం. 148 (విజయవాడ - రాయనపాడు), లెవెల్ క్రాసింగ్ నెం.8 (విజయవాడ -రామవరప్పాడు), వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జ్‌లు, రోడ్ అండర్ బ్రిడ్జ్‌లు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే అమృత భారత స్టేషన్ 2.0 పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నీతి ఆయోగ్ మంజూరు చేసిన రూ.836.47 కోట్ల నిధులను రైల్వే శాఖ త్వరితగతిన విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన విజ్ఞప్తులపై రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ సానుకూలంగా స్పందించటమే కాకుండా సంబంధింత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో స్వర్ణయుగం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది.. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ లు గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో పోలవరం ప్రాజెక్టు ను వైసీపీ నిర్లక్ష్యం చేసిందని, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. జగన్ నిర్వాకంతో రాష్ట్రం అప్పుల కుప్పగా మారినా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిందని వివరిస్తూ గ్రామంలో ఒక్కో కుటుంబానికి అందిన లబ్ధిని గురించి ప్రజలకు వివరించి తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు, దీర్ఘ కాలంగా పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రభుత్వ పథకాల గురించి స్పందన అడిగి తెలుసుకొని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నేతలు కర్రా సుధాకర్, పర్చూరి దుర్గా ప్రసాద్,బండే శ్రీనివాసరావు,బండే రాఘవ, మండలి రామ్మోహన్ రావు,మేడికొండ విజయ్, బచ్చు హనుమాన్, దాసినేని శ్రీనివాసరావు, మెరుగు సోమిరెడ్డి, బచ్చు గోపాల్ కృష్ణా, జొన్నగూటి వెంకన్న, బచ్చు మురళీ, బచ్చు రంగనాథ్, బచ్చు వేణుగోపాల్, తోట సురేష్, బచ్చు వెంకట కృష్ణారావు,దాసినేని సాంబయ్య, కంచర్ల ఆనంద్, కమ్మిలి సుబ్రమణ్యం, గాలం శ్రీను,పిల్లి మల్లికార్జున రావు, జాన్ విల్సన్, బండే వెంకటేశ్వరరావు, కటికల బాలాజీ, కొల్లూరి ఇమ్మనియేలు, నాగిడి రాంబాబు,గోశాల బాల కోటేశ్వరరావు, కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, బొంతు రవి చంద్ర, మట్టా బాపూజీ, చెన్నగిరి అయ్యప్ప, చెన్ను గురుమూర్తి, షేక్ బాబావలి, చిరువోలు నరసింహారావు, బచ్చు వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## పాస్పోర్టు కోసం పేరు నమోదు చేసుకోవాలి

### ఎంపీడీఓ సుహాసిని

**మొవ్వ (జూలై 22) మేజర్ న్యూస్:** పాస్పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయతీల్లో పేరు, ఫోన్ నెంబర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ డి సుహాసిని తెలిపారు. ఈనెల 28, 29 తేదీలలో మండల పరిధిలోని కూచిపూడి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కళాపీఠంలో పాస్పోర్ట్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. విదేశాలకు వెళ్లే పాస్పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే దరఖాస్తు దారులు తమ ఆధార్ కార్డు, వయసు నిర్ధారించే పదవ తరగతి మార్కులు జాబితా, పాన్ కార్డులను తీసుకుని పాస్పోర్ట్ క్యాంపుకి హాజరు కావాలని ఎంపీడీఓ సుహాసిని తెలిపారు.

# జగ్గయ్యపేటను ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలి



**జగ్గయ్యపేట, జులై 22,మేజర్ న్యూస్ :** పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన, చెందుతున్న జగ్గయ్యపేటను ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలని ఎన్టీ ఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కోదాడ రోడ్డు లోని డిపో సెంటర్ లో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ( పిల్లలమర్రి భవన్)లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వామపక్ష భావజాలానికి ఎంతో పేరుగాంచిన జగ్గయ్యపేట లో ఎన్టీఆర్ జిల్లా మహాసభలు జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నూరు వసంతాలు చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీకి జగ్గయ్యపేట ప్రాంతం ఎంతో పేరుగాంచిందని ఆయన అన్నారు. పారిశ్రామికంగా కూడా జగ్గయ్యపేట ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్మిక పక్షపాతిగా ఉన్న జగ్గయ్యపేట మొట్టమొదటి శాసనసభ్యులు కామ్రేడ్ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా సేవలు అందించారని తెలిపారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా వేదాద్రి ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు, పోలంపల్లి మున్నేరు ప్రాజెక్టును, లింగాల బ్రిడ్జిని,పాలేటి పై కే. అగ్రహారం వద్ద ఉన్న బ్రిడ్జిని నూతనంగా నిర్మించాలని, ఏ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం మండలాల్లో కిడ్నీ బాధితులకు కృష్ణాజిల్లాలు పంపిణీ చేయాలని బుడమేరు ప్రక్షాళన, జగ్గయ్యపేట లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని, ఊరికి దగ్గరలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్‌ను తరలించాలని తదితర సమస్యలపై పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జగ్గయ్యపేటలో నిర్వహించే ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలలో పలు ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాన్ని నిర్మించుకునేలా ఈ మహాసభ వేదిక కానున్నదని తెలిపారు. ఈ జిల్లా మహాసభలకు హార్దికంగా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన ఈ సందర్భంగా ఈ ప్రాంత ప్రజానీకానికి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ బుట్టి రాయప్ప, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, సహాయ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మెటికల శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శి భోగ్యం నాగులు, పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా, కార్యవర్గ సభ్యులు రాణి,ఏఐవైఎఫ్ నాయకులు కరిసే మధు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 26 నుంచి అష్ట బంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 26 నుంచి 31 వరకు పున్నమ్మతోటలోని టీటీడీకి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అష్ట బంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవం జరగనున్నదని ధర్మకర్తల మండలి చైర్మన్ బిఆర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరగనున్న కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగానే స్వామివారి దేవాలయానికి నిత్యం వచ్చే భక్తులు మంగళవారం సాయంత్రం సమావేశం అయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అదే విధంగా ఒక కరపత్రం విడుదల చేశారు. ఆ దేవాలయంలో కుంభాభిషేక మహోత్సవంలో జరగనున్న కార్యక్రమాలను అందరికీ తెలిసే విధంగా కరపత్రంలో పేర్కొన్నారు. ఆ కరపత్రాలను జిల్లాలోని ప్రముఖ దేవాయాలకు పంపే ఏర్పాటు చేశారు.

## ప్రజారోగ్యమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, అందుకోసమే అనారోగ్యం బారిన పడిన వారికి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనల మేరకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ముగ్గురు బాధితులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.6,95,000 లక్షలు విలువ గల ఎల్.వో.సి పత్రాలు అందజేశారు. తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన మంజుల శిరీష కు రూ.4,50,000 లక్షలు, ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన బర్మావతు కవితకు రూ.1,25,000 లక్షలు, ఎ.కొండూరు మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన రూ.1,20,00 లక్షల విలువ గల ఎల్.వో.సి పత్రాల ను బాధితులకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న విజిలెన్స్ స్టేట్ అడిషనల్ డైరెక్టర్ ఎల్వీ రమణమూర్తి దంపతులు



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న విజిలెన్స్ స్టేట్ అడిషనల్ డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ ఎల్వీ రమణ మూర్తి నాగ పుట్టలో పాలు పోసి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎల్వీ రమణ మూర్తి దంపతులు. వీరికి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్ రావు అందజేశారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకటట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999